# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక, నవంబర్, 2017 ₹30

ISSN 2454–4329

# మిసిమి

## నవంబర్ 2017 నెల సూచికలు...









ఆలపాటి రవీంద్రనాథ్ : డా. నరిసెట్టి ఇన్నయ్య... 5
కమ్మతెమ్మెరలు : ఉత్తరాలు... 6
ఒడిస్సీ నృత్యం పుట్టుపూర్వోత్తరాలు : ధీరేంద్రనాథ్ పట్నాయక్... 9
శ్రీరాములు నాయుడు స్ఫూర్తి : మామిడిపూడి కృష్ణమూర్తి... 18
తెలంగాణ తొలి నాటక కర్త – తూము రామదాసు : డా. జె. విజయ్‌కుమార్జీ... 24
యక్షగానం – పరిరక్షణ ఆవశ్యకత : జి. రాజా... 28
భరతనాట్య సరస్వతి 'బాల' : ఏ.ఎస్. రామన్... 30
అనంత రాగాల అనంత కృష్ణులు : ఆర్వీయస్ సుందరం... 34
అన్నమయ్యపదాలలో అతివల చిత్రణ : వి. సునంద... 36
బుద్ధుడికి ఉడతాసాయం : డా. యాగా వేణుగోపాల రెడ్డి... 38
ఆలపాటితో మధురవాణి : పురాణం సుబ్రహ్మణ్య శర్మ... 45
మాతృదర్శనం : చేగిరెడ్డి చంద్రశేఖరరెడ్డి... 48
ఎడిటర్స్ డైరీ : వి. అశ్వినీ కుమార్... 50
రహదారులు – బాటసారులు : ఫాదర్ కె. అలెగ్జాండర్... 55
మెహదీ హసన్ : డా. ఎన్. గోపి... 57
బోధనా పద్ధతులే ప్రతిబంధకాలు : డా. గుజ్జు చెన్నారెడ్డి... 58
సురభిళ పరిమళం : రావెల సాంబశివరావు... 62
తెలంగాణా తెలుగు తేజం – దేవులపల్లి రామానుజరావు : ప్రొ. రావినూతల సత్యనారాయణ... 70
విశ్వనాథవారి చిన్న కథలు – సామాజిక దృక్పథం : ప్రొ. వెలమల సిమ్మన్న... 76
పర స్త్రీ సహోదరుడు 'అలరాజు' : వై. హెచ్.కె. మోహన్‌రావు... 82
సంక్షేప చరిత్రము : కట్టమంచి రామలింగారెడ్డి... 86
వేదిక – సాహిత్య సభలు : చెరుకువాడ వెంకట్రామయ్య... 94



చిత్రకారుడు – వాసు

చిత్రకారుడు – జింకా రామారావు



| | | |
|---|---|---|
| ముఖచిత్రం | : | ఇందు నిలచింది నీ ఇందుముఖి |
| రెండవ అట్ట | : | ప్రకృతి పారవశ్యం |
| మూడవ అట్ట | : | సరస్వతీ నమస్తుభ్యం |
| నాల్గవ అట్ట | : | మొలకనవ్వుతోను మైపులకరించేను |

చిత్రకారుడు – జింకా రామారావు




చిత్రకారుడు – గిరిధర్ గౌడ్

# ఒడిస్సీ నృత్యం పుట్టుపూర్వోత్తరాలు

**– ధీరేంద్రనాథ్ పట్నాయక్**



మధ్యభారతదేశంలోని తూర్పు కోస్తా ప్రాంతాన ఉన్న ఒరిస్సా రాష్ట్రాన్ని ప్రస్తుతం ఒడిశా అని పిలుస్తున్నారు. ఉత్తర దక్షిణాపథం సంస్కృతీ ప్రభావితమై, చారిత్రాత్మకంగాను భౌగోళికంగాను ఒక కూడలి స్థానంగా ఉంటున్నది. ఆర్య, ద్రావిడ, దేశీయ నాగరికతల సమ్మేళనం నుండి, ఒరిస్సా ఒక ప్రత్యేక సాంస్కృతిక వారసత్వాన్ని ఉద్భవింపజేసుకొన్నది, వాస్తు శాస్త్రం, శిల్పం, చిత్రలేఖనం, నాట్య సంగీతాది కళలన్నింట, ఇతర సంప్రదాయాలకు భిన్నమైన ప్రత్యేక తెన్నులతొక్కింది.

**జైనయుగం:**

తదితర ప్రాంతాలలోవలెనే ఒరిస్సాలో కూడా నృత్యం పరమాత్మనుపాసించే సాధనం. మతాలు ఇక్కడ నియమబద్ధమైన భక్తిమార్గాలలో ఉప్పతిల్లినవి. నృత్య కళ కూడా సుసంస్కారపూరితమైనది. ఒరిస్సాలోని ఖండగిరి, ఉదయగిరి గుహలలో అతి ప్రాచీనమైన మతసంబంధ నృత్యం, శిల్పరూపంలోను, వాసన రూపంలోను కనపడుతుంది. ఉదయగిరి జైనగుహాలయ ప్రాంగణాలలో ఉబ్బెత్తు చిత్రాలు (relief)గా చెక్కబడిన సంగీత, నృత్యదృశ్యాలనేకాలున్నవి. హాతీగుంఫలోని ఒక దృశ్యంలో, నృత్య భంగిమలో సుమాంజలినొసగే బాలికను చూడవచ్చు. మరొకచోట, భక్తులైన స్త్రీ పురుషులు, వాద్యబృందంతోసహా, ఆటపాటలాడుతూ, చైత్యవృక్షం చుట్టూ నాట్యం చేస్తూ ఉన్నట్లున్నది. ఇవికాక అనేక గుహలలో గంధర్వ, విద్యాధర స్త్రీమూర్తులు చక్కని నాట్యభంగిమలలో చెక్కబడినవి.

ఉదయగిరిలోని హాతీగుంఫ శిలాశాసనంవలన నృత్యం యొక్క ప్రయోజనం వినోదమని కూడా తెలుస్తుంది. స్వయంగా నృత్యగాన కళాకోవిదుడైన జైన సార్వభౌముడు ఖారవేలుడు తన పరిపాలన మూడవ సంవత్సరంలో ప్రజల వినోదార్థం నృత్య సంగీతోత్సవాలనేర్పాటు చేసినట్లు చెప్పబడింది.

క్రీ.పూ. రెండవ శతాబ్దిదని తలచబడు, ఈ నృత్య విన్యాసంలో ఉన్న మానవమూర్తులే, మనదేశంలో అత్యంత పురాతనమైనవని కీ.శే. ఆనందకుమారస్వామి వంటి పండితుల మతం. ఇదే నిజమైతే భారతదేశంలోని అతి ప్రాచీన నృత్య రీతి ఒరిస్సాలో ఉన్నదని చెప్పాలి.

**బౌద్ధయుగం:**

దురదృష్టవశాత్తు, మహాయానబౌద్ధ మవతరించేవరకు ఒరిస్సా రాష్ట్రపు రాజకీయ సాంస్కృతిక చరిత్ర అంధకారంలో ఉన్నందున ఈ కాలంలో క్రీ.శ. 6వ శతాబ్ది వరకు నాట్యకళను గురించిన విశేషాలు తెలియవు. రత్నగిరి, లలితగిరి బౌద్ధావశేషాలు



# ఆధునిక ఆంధ్ర చిత్రకళ

## శ్రీరాములు నాయుడు కలిగించిన స్ఫూర్తి

– *మామిడిపూడి కృష్ణమూర్తి*

ఆధునిక ఆంధ్ర చిత్రకళకు 20వ శతాబ్దపు ప్రథమ భాగంలో అంకురార్పణ జరిగింది. దీనికి దామెర్ల రామారావు అతని సహచరులు – వరదావెంకటరత్నం, చామకూర భాష్యకార్లు, ఎస్.ఎన్. చామకూర్ (భాష్యకార్లు సోదరుడు), శ్రీపతి ప్రభాకర్‌రావు, రాచర్ల నారాయణరావు మొదలైనవారు ఆద్యులు. స్వయం ప్రతిభతోపాటు, సుశిక్షితులైన గురువుల పర్యవేక్షణలో, ప్రముఖ చిత్రకళా పీఠాలలో సశాస్త్రీయ పద్ధతులలో శిక్షణ పొందగలిగినందువలన తమదంటూ ఒక శైలిని, ఒరవడిని నిర్దేశించుకుని సాధనకు ఉపక్రమించారు. వీరికి చిత్రకళలో అభిరుచిని కలుగజేసి, వారికి మెళకువలను నేర్పి వారిని ఉత్సాహపరచిన ప్రముఖ చిత్రకారుడు శ్రీరాములునాయుడు. వీరు దాదాపు 132 సంవత్సరాల క్రిందట, అంటే 1885లో మదరాసు చిత్రకళాశాలలో చిత్రకళను అధ్యయనం చేసినవారు. నెల్లూరు పట్టణ వాస్తవ్యుడు.

1908 ప్రాంతంలో కృత్తివెంటి నాగేశ్వరరావు రాజమండ్రిలో *హిందూ థియేటికల్ కంపెని* అనే నాటక సమాజాన్ని నిర్వహించేవారు. వారి నాటక సమాజానికి కావలసిన కళాత్మక విలువలతో కూడిన తెరలను వ్రాయించుకునేందుకుగాను శ్రీరాములు నాయుడిని రాజమండ్రికి పిలిపించారు. అలా రాజమండ్రి వచ్చిన శ్రీరాములు నాయుడుగారి చిత్రకళా నైపుణ్యం ఎట్టిదో, యువ చిత్రకారులకు ఏ విధంగా స్ఫూర్తిని కలుగజేశారో కృత్తివెంటి వారి వ్యాసంలో తెలియజేశారు. ఆ వ్యాసంలో నాటకరంగం ఏ విధంగా ఉండేదో అప్పటి జాతీయ కళాశాల ప్రధానోపాధ్యాయుడు O.J. కూర్డ్రే గారు ఏ విధంగా ప్రశంసించారో, శ్రీరాములు నాయుడు గారు వ్రాసిన తెరలు ఏ విధంగా కళాత్మక విలువలతో కూడి నాటకాలను రక్తియుతంగా ప్రదర్శించడంలో దోహదపడినదో కృత్తివెంటిగారి వ్యాసంలో పేర్కొన్నారు.

నేను 1964వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తుండిన రోజులలో మాకు ఎస్.ఎన్. చామకూర్ ఉపాధ్యక్షులుగా ఉండేవారు. వీరు కూడా శ్రీరాములు నాయుడు వద్ద చిత్రకళను అభ్యసించారు. ఆధునిక చిత్రకళతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిన వ్యక్తి. వారు నాకు అందజేసిన కృత్తివెంటి వారి వ్యాసం చాలా చారిత్రిక ప్రాముఖ్యాన్ని కలిగి ఉన్నందున పాఠకులకు తెలిపితే సముచితంగా ఉంటుందని భావించాను. దానిని ఇక్కడ యథాతథంగా పొందుపరుస్తున్నాను.

* * *

**కృత్తివెంటివారి వ్యాసం**

1898 సంవత్సరంలో బందరు పురమున రామానాయుడుపేట నాటక సమాజం – గొడుగుపేట నాటక సమాజాలవారివి మూడో నాలుగో నాటకాలు చూడటం తటస్థించింది. అప్పటికి నాకు పదకొండవ సంవత్సరం. అప్పటినుండి నాటకాలమీద అభిలాష ఎక్కువైంది. ఆపైన 1899లో రాజమహేంద్రవరానికి బొంబాయి పార్శీ కంపెనీ వచ్చింది. వారివి నాలుగైదు

# తెలంగాణ తొలి నాటక కర్త - తూము రామదాసు

*- జె. విజయ్‌కుమార్జీ*

నిజాం ప్రాంతం శతాబ్దాల తరబడి స్వతంత్ర రాజ్యంగా ప్రసిద్ధిగాంచింది. ఇక్కడ భిన్న సంస్కృతులతో సాహిత్యం, కళలు, నాటకం గొప్పగా పరిఢవిల్లాయి. భారతీయ నాటకానికి సమాంతరంగా తెలంగాణ నాటకం విస్తరించింది. తెలంగాణ, కన్నడ, మరాఠా ప్రాంతాలతో కూడిన నాటి నిజాం స్టేట్‌లో భిన్నభాషలు మనుగడ సాగించినట్లే భిన్న భాషా నాటకాలు తెలంగాణ నాటక వికాసానికి బాటలు వేసాయి. 1880-95 ప్రాంతంలో కిర్లోస్కర్ నాట్య మండలి, కేశవరావు ఒడోడెకర్ నాట్యమండలి, సాంగ్లీకార్ నాటక మండలి, పూర్ణ చంద్రోదయ నాట్యమండలి ప్రదర్శించిన నాటకాలు తెలంగాణ సాంప్రదాయ నాటకాలకు కొత్త రంగులద్దాయి. ఈ సంచార బృంద నాటక ప్రదర్శనలతో ఇక్కడి కవులు, కళాకారులు స్ఫూర్తిపొంది నాటక రంగం వైపు దృష్టి సారించారు. ఆ క్రమంలో తెలంగాణ గడ్డపై 1897లో తూము రామదాసు 'కాళిదాసు' నాటకాన్ని రచించి సురభి నాటక సమాజం ద్వారా ప్రదర్శింప చేసి తెలంగాణలో తొలి నాటక చరిత్రను లిఖితం చేశారు. 18, 19 శతాబ్దాల్లో పారసీ, ఉర్దూభాషలు అధికార దర్పంతో బలవంతంగా ప్రజలపై రుద్దబడితే తెలుగు భాష అస్వతంత్రంగా బ్రతుకీడ్చిన రోజుల్లో ఈ నాటకం ఆవిష్కరించబడింది. 19వ శతాబ్దం పూర్వార్ధంలో వరంగల్‌కు చెందిన తూము రామదాసు కవిగా తెలంగాణ సాహితీవనంలో గుబాళించాడు. అంతేకాదు కాకతీయుల కాలంలో విద్యాగంధాలు వికసింపచేసిన ఓరుగల్లు గడ్డపై తెలంగాణలో రామదాసు 'కాళిదాసు' నాటకం తొలినాటక వికాసానికి బీజావాపన చేసినట్లైంది. తూము రామదాసు 18 ఆగస్టు 1856 వరంగల్‌లోని బాలనగరంలో జన్మించారు. ఆయన కందాళ సింగరాచార్యులు దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకున్నారు. సంస్కృతాంధ్ర పండితులు ప్రతాపపురం రంగాచార్యులు వద్ద ఉభయభాషలను చదువుకున్న రామదాసు తర్వాత కాలంలో కవిగా ప్రసిద్ధి పొందాడు. తెలంగాణ సాహితీ లోకానికి దీపపు స్థంబంగా నిలిచిన సురవరం ప్రతాపరెడ్డి 28 డిసెంబర్ 1927 నాటి గోలుకొండ సంచికలో తూము రామదాసు గురించి ప్రచురించారు. "పాశ్చాత్య నాగరికతను ఆహుతిని గొను తఱి మాతృభాషా విలాసముల నొకమాఱు లోకమునకు నిజాము రాష్ట్రము నిర్వీర్య భూమికాదు కళా నిలయమని సాటిన కవి తూము రామదాసు" అని పరిచయం చేశారు. రామదాసు బాల్యంలోనే రుక్మిణీ కళ్యాణం గేయకావ్యాన్ని వ్రాశారు. ఆ తర్వాత 'గోపికావిలాసము' పద్యకావ్యాన్ని, 'మిత్ర విందోద్వాహం' ప్రబంధాన్ని రచించారు. ఈ కావ్య రచనలు ఆయనలోని సాహిత్య ప్రతిభకు పట్టం కడితే ప్రదర్శనా యుక్తమైన 'కాళిదాసు' నాటకం రామదాసును తెలంగాణలో తొలి నాటకకర్తగా ఆవిష్కరించింది. ఈ నాటకాన్ని 1996-97 ప్రాంతంలో సురభి నాటక సంస్థ వరంగల్‌లో ప్రదర్శించింది. సురభి వారు మొదటగా మహారాష్ట్ర నుండి వలస వచ్చి కడప జిల్లాలో స్థిరపడ్డారు. వారు తొలిరోజుల్లో తోలు బొమ్మలాటను ప్రదర్శించేవారు. అందులోని వనారస గోవిందరావు అనే యువకుడు బొమ్మలాటలు ఆడించడం ఇష్టం లేక జ్యోతి సుబ్బయ్య అనే నాటక బృందంతో ప్రయాణించి నాటక మెళకువలను నేర్చుకున్నాడు. కొంతకాలం తర్వాత ఆయన కడపకు తిరిగి వచ్చి తోలు బొమ్మలాటకు బదులు నాటకాలను ప్రదర్శిద్దామని తమ కుటుంబం వారిని ఒప్పించాడు. దానికి సమ్మతించిన ఆ బృందం 1885లో సురభి

# యక్షగానం –

## పరిరక్షణ ఆవశ్యకత

*– జి. రాజా*

**ప్రవేశిక:** జానపద కళల్లో యక్షగానం చాలా ప్రాచీనమైనది. దీనినే జముకు, జక్కు అని కూడా అంటారు. జముకు అనేది ఒక జానపద వాద్యం పేరు. జముకుతో చెప్పే కథే జముకుల కథ అయినది. జముకు కథే జక్కు కథ అయినది. జక్కుల వారు దీనిని ప్రదర్శించేవారు. జక్కు అనే మాట "యక్ష" అనే పదం నుండి ఏర్పడిందని అంటారు. అందువలన జక్కులు పాడే గానం "యక్షగానం" అని అంటారు.

**యక్షగానం :** యక్షగానం అన్నది విస్తృతమైన ప్రాచుర్యం మరియు చరిత్ర ఉన్న జనపద దృశ్య ప్రక్రియ. గడచిన 50 సంవత్సరాల మునుపే దీనిపై పరిశోధనా గ్రంథాలను పరిశోధకులు వెలయించారు. తెలుగులో రెండు రకాల యక్షగానాలు ఉన్నాయి. ఒకటి శిష్ట సంప్రదాయానికి చెందిన యక్షగాన ప్రక్రియ. రెండవది జానపద సంప్రదాయానికి చెందిన యక్షగానం. అనగా "తంజావూరు యక్షగానం". శిష్టులైన వారు, లబ్ధ ప్రతిష్ఠులైన వారు రచించిన యక్షగానాన్ని శిష్ట నాటకరంగంపై ప్రదర్శించిన యక్షగానాలు తంజావూరు యక్షగానాలు. శిక్షసాహిత్య ప్రక్రియలలో కూడా యక్షగానం ఒక విశిష్ట సాహిత్య ప్రక్రియ. ఇందులో విభిన్న రకాల చందో ప్రక్రియలు ఉన్నాయి. ఇన్ని ప్రక్రియలు మామూలు కావ్యాలలో కనబడవు. వివిధ రకాల రగడలు మరియు దేశీయ మాత్రా ఛందస్సులు మనకు యక్షగానాలలో కనబడుతాయి. అందుకే ఇది ప్రజలకు బాగా సన్నిహితంగా వెళ్లి ప్రజా సాహిత్య ప్రక్రియగా పేరు పొందింది. అంతేకాక విభిన్న పురాణ కథా వస్తువులను ప్రజలకు చాలా వరకు సన్నిహితం చేసిన ప్రక్రియగా ఈ యక్షగానాన్ని చెప్పవచ్చు. దక్షిణాంధ్ర యుగంలో రాజులు ఈ యక్షగానాన్ని విశేష ఆదరణతో పోషించడమే కాకుండా వారు స్వయంగా కవులై "యక్షగాన కథలను" రచించారు. ముఖ్యంగా రఘునాథ నాయకుడు, విజయ – రాఘవ నాయకుడు మంచి యక్షగాన కవులుగా వాసికెక్కారు. ఆంధ్రప్రదేశ్‌లో జక్కుల వారు ఇప్పటికీ ఉన్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం, ఉభయ గోదావరి జిల్లాలు, కర్నూలు, కడప మరియు చిత్తూరు జిల్లాలలో కానవస్తారు. వీరు ఈ జానపద కళను ఇప్పటికీ ప్రదర్శిస్తున్నారు. ఇది చాలా ప్రదర్శనా సంప్రదాయాల వెనుక వున్న ఒక గాన ప్రక్రియ. అయితే, కర్ణాటక యక్షగాన ప్రక్రియ తెలుగునాట నుండి అక్కడికి వలసపోయింది అని చెప్పడానికి చాలా ఆధారాలు లభిస్తున్నాయి. ఆహార్యం, అభినయం మరియు సాహిత్య శైలి "చిందు యక్షగానాన్ని" పోలివుండటం వలన, చిందు యక్షగానం చాలా ప్రాచీనమైనది కావడం వలన తెలుగు యక్షగానమే కర్ణాటకకు వలసపోయి ఉండవచ్చనే ఊహకు చాలా బలం ఇచ్చుచున్నది. కర్ణాటకలో ఉన్న చాలావరకు నాటక కళాకారుల కుటుంబాల వారు సమాజంలో కన్నడ భాషను మాట్లాడినా, వారి ఇంటి యందు ఇప్పటికీ తెలుగే మాట్లాడుతూ ఉండడం గమనార్హం. కర్ణాటక రాష్ట్రం యందు యక్షగానము మంచి ప్రాచుర్యంలో గలదు.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో యక్షగానం బాగా ప్రాచుర్యంలో ఉన్నది. తెలంగాణాలో పాతకాలం నుండే యక్షగానం చెప్పడానికి అవకాశం వుంది. ఇక్కడ చిందు యక్షగానం, చిరుతల యక్షగానం మరియు యక్షగానం అనే మూడు ప్రక్రియలు ఉన్నాయి. ఇందులో చిందు యక్షగానాన్ని చిందు మాదిగలు అనే మాదిగ తెగ వారు ప్రదర్శిస్తారు. చిందు యక్షగానం ప్రసక్తి "పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రలో" ఉండడం వలన ఇది 12 లేక 13వ శతాబ్దంలోనే ఉందని చెప్పవచ్చు. యక్షగానం అన్నది అటు పిమ్మట స్వాతంత్ర్య పోరాట సమయంలో కూడా ఆంగ్లేయుల పట్ల వ్యతిరేక భావాలను తమ యక్షగానం ద్వారా ప్రదర్శించి ప్రజలలో ఉత్తేజాన్ని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని కలుగజేశాయని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.

యక్షగానాన్ని ప్రక్రియగా కల్గిన ఇతర దృశ్య ప్రక్రియలు అయిన తోలుబొమ్మలాట, చెక్క బొమ్మలాట కూడా యక్షగాన ప్రక్రియలే. ఎందుకంటే మనుషులు తెరవెనుక ఉండి తెరమీద

# భరతనాట్య సరస్వతి 'బాల'

– ఏ.ఎస్. రామన్

డిసెంబర్, జనవరి నెలలంటే దృష్టంతా ఇంచుమించుగా ఒక వ్యసనంలా సంగీత, నృత్యాలపైనే ఉండిపోతుంది. అందులోనూ మద్రాసులోనే నివసించే వారికైతే మరీని! ఎందుకంటే ఆ కాలంలోనే ఏదో ఒక సభ ప్రదర్శన కళల వార్షికోత్సవం జరుపుతూ ఉంటుంది. అందరినీ ఆకర్షిస్తూ ఉంటుంది.

నవ్యత్వం చూపించడమంటే తప్పనిసరిగా సృజించడం అని అర్థం కాదు. నిజానికి ఈ నవ్యతా ప్రయత్నాలన్నీ ఎంత నేర్పుగా రూపొందించినా సరే, అప్పటికప్పుడు పని నడుపుకుందుకు ఎత్తుగడలే అని తేలుతుంది. సంప్రదాయాన్ని కనుక సరిగా అర్థంచేసుకొని వినయంతో, సరైన భావంతో అనుసరిస్తే సృజనాత్మక క్రియను బలపరిచి, ప్రోత్సహిస్తుందే తప్ప, దాని నణచివేయదని విజ్ఞులు యుగయుగాలుగా చెప్తూ వస్తూనే ఉన్నారు. కళాసాహిత్యాలలోని అత్యుత్తమ సృష్టులన్నీ సంప్రదాయం పరిధిలోనే, దాని ప్రేరణతోనే జరిగాయి. సంప్రదాయమన్నది ఒకేరకంగా నిలిచిపోయి ఉండదు. అనుకున్నది సాధించితీరేవారి ప్రతి నిజమైన సృజనాత్మక. కొత్తకొత్త దిశలు, కొత్తకొత్త కోణాలూ వెతుకుతూనే సీమల్ని విస్తరిస్తూనే ఉంటుంది. బాల సరస్వతులూ, సిద్ధేశ్వరీ దేవీలూ సంప్రదాయం లక్ష్మణరేఖను అతిక్రమించకుండానే మనకి ఎప్పటికప్పుడు సృజనాత్మకతలో కొత్తదనాలు అందిస్తూనే ఉంటారు. అంతా మన అపూర్వ సుసంపన్న వారసత్వ రక్షణ ఛత్రం కింద ఉండే చేస్తారు.

ఒకసారి కొత్త రాగాలు కనుగొన్నామని చెప్పుకునే నవీనతారాధకుల్ని సవాలు చేస్తూ బాలసరస్వతి వారిని ఇలా ప్రశ్నించింది: "మీరు నిజంగా పాత రాగాల్ని పూర్తిగా అర్థంచేసుకుందుకు ప్రయత్నించారా? వాటి విశ్వమంతటి విస్తృతి అల్ప మనస్సులకందదు." బాలసరస్వతి అంటే అభినయంలో పరాకాష్ఠ. ఆమె తన ప్రదర్శనల ద్వారా ఎన్నో తరతరాల రసికుల భావాల్నీ, అనుభవాల్నీ, సంవేదనల్నీ పరిపుష్టం చేసింది. ఆమె వారికి అపరిమితానందం కలగజేసిందనీ, వారు ఆమె అభినయం ఇంకా ఇంకా చాలా చూడాలని ఉవ్విళ్లూరేవారనీ అన్నది నిజమే, కాని అదే సమయంలో ఆమె భరతనాట్య రసాస్వాదనకు వారు తనమీదే – కేవలం తనమీదే ఆధారపడేటట్లు చేసింది. ఆ విధంగా కొంచెం తక్కువ స్థాయి కళాకారులకు ఇబ్బంది కలిగేటట్లు చేసింది. ఫలితం మృదుమధురమూ, సూక్ష్మమూ, ఉదాత్తమూ అయిన ఆమె అభినయంలోని మెలకువలూ, సొబగులూ, గూఢార్థాలూ రుచి చూసినవారు ఆమె తరువాత వచ్చిన ఈ తరం కళాకారులను ఆమోదించలేకపోతున్నారు. ఆమె పెట్టిన నిశిత ప్రమాణాలనుబట్టి వారిలో అత్యుత్తములు కూడా వారికి అంత మెచ్చదగినవారుగా తోచరు.

ఆమె అనేది: "అభినయంలోని సంకేతాల భాగానికి వస్తే కళాకారుడు తన కల్పన స్వేచ్ఛాకాశపుటంచులకే చేరుకోగలడు. స్వేచ్ఛాకాశాలన్న మాట నేను పునరుద్ఘాటిస్తున్నాను. ఆ స్వేచ్ఛ క్రమశిక్షణ ద్వారా వచ్చినదే కాని క్రమశిక్షణ నుంచి స్వేచ్ఛ కాదు. అది ఒక వ్యక్తి మనస్సు నుంచి ఉత్పన్నమయ్యే నీతిబాహ్య స్వేచ్ఛావర్తనం కాదు. అది విశ్వాత్మ యొక్క వైభవోపేతమైన స్వేచ్ఛవంటి స్వభావం దానిది. సంకేతాలలోనూ లయలోనూ, సంగీతంలోనూ, ఇతరాంశాలలోనూ, ప్రతి దాని విషయంలో నాట్య శాస్త్రానికి సంప్రదాయానికీ కచ్చితంగా కట్టుబడి ఉండడం పూర్తిగా తప్పనిసరి. బాహ్య వైయక్తిక మనస్సులపై ఈ కట్టుబాటు. రాకెట్ బాహ్య కవచం లోపలి ఉపగ్రహాన్ని భూమ్యాకర్షణ శక్తిని ఛేదించి సుదూరాకాశంలోకి విడిచిపెట్టినట్లు అంతరాంతరాల్లో బంధితమై ఉన్న దైవీయ విశ్వాత్మను ముక్తం చేస్తుంది. ఇదే నేను ప్రస్తావించిన స్వేచ్ఛాకాశం. అక్కడ పరమాత్మ నుంచి ప్రతిధ్వనులూ, ప్రసరణలూ కళాకారుడికి పురోగమనంలో తోడ్పడుతాయి. చరమ స్థితిలో అది వ్యక్తిగా కళాకారిణిదే అనిపించినా, ఆమె తన వ్యక్తిత్వం వదిలివేసి విశ్వజనీన సూత్రానికి తన్ను తాను సమర్పించుకోవడమవుతుంది. ఆమె హఠాత్తుగా,

## అనంత రాగాల

# అనంత కృష్ణులు

– ఆర్వీయస్ సుందరం

ఆధునిక తెలుగు సాహిత్యంలో అనంతకృష్ణ శర్మగారిది ఒక విశిష్ట వ్యక్తిత్వం. సాహిత్యంతోపాటు సంగీత ప్రపంచంలోనూ సాధన చేసిన మహనీయులు వారు. ఏది చేసినా నిజాయితీతో చేసే మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. ఒకే ఒక్క ఉదాహరణ మనవి చేస్తాను. ఒకసారి వారిని కలవటానికి బెంగుళూరులో వారి నివాసానికి వెళ్ళాను. అప్పుడు వారికి 84 ఏళ్ళు. వారికి ఏదో విశ్వవిద్యాలయంవారు పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని పంపారు. దాన్ని ఆయన కళ్ళకు దగ్గరగా పెట్టుకొని ప్రతి వాక్యమూ చదువుతున్నారు. అట్టలు మాత్రం చూచి సిద్ధాంత వ్యాసాల నివేదికలు రాసే పరీక్షకులున్న పాడుకాలంలో, ఆ వయసులో ప్రామాణికంగా పఠించి నివేదిక రాసిన రాళ్ళపల్లి వారి ఈ వ్యక్తిత్వం ఆయన రచనల్లోనూ ప్రతిఫలిస్తుంది.

పిన్న వయసులోనే రాళ్ళపల్లివారిలోని అసాధారణ పాండిత్యాన్ని, ధారణా శక్తిని గుర్తించి కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆయనకు మైసూరు మహారాజా కళాశాలలో పండిత పదవినిచ్చి గౌరవించారు. 38 ఏళ్ళు అక్కడ ఉద్యోగం చేసి పదవీ విరమణ చేసిన తర్వాత అన్నమయ్య కీర్తనల స్వరప్రస్తారాన్ని చేపట్టారు. చిన్నతనం నుంచి కీర్తిశేషులయ్యేవరకు సాహిత్య సంగీతాలు రెండింట్లో సాధన చేస్తూనే ఉన్నారు.

సాహిత్యం సంగీతాలనే రెండు ప్రపంచాలలో విహరించటం మాత్రమే కాదు, రాళ్ళపల్లివారు తెలుగు, సంస్కృతం, ప్రాకృతం, కన్నడం, ఇంగ్లీషు, తమిళం తెలిసిన బహు భాషా పండితులు. ఆయన విద్యార్థి జీవితంలోనే 'మహిశూర రాజ్యాభ్యుదయోత్సవః' అనే పేరుతో సంస్కృతంలో దీర్ఘ కవిత రాసి బహుమతి పొందారు. ప్రాకృతం నుంచి 'గాథాసప్త శతి'ని, సంస్కృతం నుంచి 'సుందర పాండ్య విరచితా ఆర్యా'ను, కన్నడం నుంచి 'లీలావతి' అనే నవలను (మూలం బెంగాలి) తెలుగులోకి అనువదించారు. ఆయన రాసిన 'సాహిత్య మత్తు జీవనకలె' (సాహిత్యం మరియు జీవన కళ) కన్నడిగుల ప్రశంసలు పొందింది. వారి 'గానకలె' (గానకళ) కన్నడంలో ప్రచురితమై



రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

# అన్నమయ్యపదాలలో అతివల చిత్రణ

*- వి. సునంద*

తాళ్లపాక అన్నమాచార్యులనగానే చాలమంది ఆ వాగ్గేయకారుడు తిరుమలేశుని మీద లెక్కలేనన్ని పాటలు వ్రాసినవాడే కదా అని జవాబిస్తారు. ఇది ఒక పార్శ్వనిర్ణయం. అన్నమయ్య తన కీర్తనలలో సామాజికాంశాలు తన కాలంనాటి చారిత్రిక విశేషాలు అంతకంటె సాంసారిక చిత్రణలెన్నో రమ్యంగా వర్ణించాడు. ప్రత్యేకించి స్త్రీలను గురించి అన్నమయ్య అనేకాంశాలను విశదం చేశాడు.

భగవంతుని దృష్టిలో స్త్రీపురుషులిద్దరు సమానులే. కాని పురుషాధిక్య సమాజం. మానసికంగా ఈ సిద్ధాంతాన్ని పక్కకు పెడుతుంది. మగవారిలో ఒకరిద్దరు స్త్రీపక్షపాతులున్నా బాహ్యంగా చెప్పడానికి లేదా వాదించడానికి వారే వెనకడుగు వేస్తారు. కాని సర్వతంత్ర స్వతంత్రుడయిన అన్నమయ్య ఈ అంశంలో దాగుడుమూతలాడనివాడు. పైగా కవి ఇద్దరి భార్యలతో కాపురం చేసిన అనుభవం అతనికెంతో వుంది.

అన్నమయ్య గుండెదిటవుతో చెప్పిన మొదటి అంశం స్త్రీపురుషులు సమానులనడం. జీవం కలది జీవి. జీవం అంటే ప్రాణం. ప్రాణం కలవారు, జవసత్త్వం కలవారు స్త్రీలు పురుషులు అయినపుడు భేదమెందుకని అతని ప్రశ్న.

*“పొలతులు జీవులే పురుషులు జీవులే*
*తలఁప భేద భావములే కాని*
*ఆడు జాతెల్లా నొక్కటే /*
*అందరికి నొక చాలే”*

ఇంతటితో ఆగలేదు అన్నమయ్య.

‘రాజ్యాధికారం పురుషులకేనా స్త్రీలకు లేదా’ అని సందేహం. బహుశా అతని దృష్టిలో భారత దేశాన్ని నడిపించిన వీరనారీమణులు ఆలాగే మగరాజులకు తెరవెనుక వుండి సలహాలిస్తూ నడిపించిన వారు స్ఫురించి వుండవచ్చు. అంతేకాదు స్త్రీలు రాజ్యమేలితే స్త్రీల సమస్యలు తీరుతాయని భరోసా కావచ్చు. అంచేతనే

“ఆడది రాజ్యమేలితే అది మంచిదే కదా” అని తన ‘ఓటును’ స్త్రీలకే వేశాడు.

లోకంలో భార్య అంటే భరింపబడేది. భర్త అంటే భరించేవాడు అనే అర్థాలున్నాయి. ఈ వ్యుత్పత్తుల కారణంగా ఒక్కరికి స్వాతంత్ర్యం మరొకరికి పారతంత్ర్యం తరతరాలుగా వస్తున్నది. ఇదేమి అన్నమయ్యకు నచ్చలేదు. ఇవన్నీ మోసపూరితమయిన కుట్ర అని అన్నమయ్య భావన. అందుకే

*“బలిమి స్వతంత్రముఁబరతంత్ర మొకరికి*
*ఎలమి నిందులో చెల్లె”*

అని ఈసడించుకొన్నాడు. అన్నమయ్య స్త్రీలగురించి చెప్పిన రెండవ అంశం. మగవారిపై స్త్రీల దాడి.

“మగవాడేమి సేసినాఁ జెల్లును”

ఈ మాటకు వత్తాసు పలికేవారు కొన్నివేళల్లో ‘తల్లులుకూడా’. ఆలాగే ‘అధమాధమం స్త్రీ ధనం’ అని శాస్త్రాలు భాషించినా స్త్రీధనంపై ఆశపడే వారు అన్ని కాలాలవారూ వుంటారు. ఆ భావాన్నే ‘సతుల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+November+2017**

* * *